పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

# యేసు అయిదువేల మందికి భోజనము పెట్టుట



వ్రాసిన వారు: Edward Hughes
వివరించిన వారు: Janie Forest
దత్తత చేసుకున్న వారు: Ruth Klassen
అనువాదము చేసినవారు: Paul Prabhakar P.
సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

BFC
PO Box 3
Winnipeg, MB R3C 2G1
Canada

©2015 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

యూదా మత నాయకులైన అనేకమంది పరిసయ్యులు యేసును గురించి
అనేక అబద్ధములను ప్రచారం చేయడం మాత్రమేకాకుండా
ఆయనను చంపుటకు కూడా
ప్రయత్నించారు.



యేసు నిజమైన దేవుని కుమారుడని వారు నమ్మలేదు. తనను దేవుని కుమారునిగా రుజువు పరచుకొనుటకు యేసు అనేక అద్భుతములను చేసినను వారు ఆయనను అంగీకరించలేదు.



ఒక దినాన్న యేసు గలిలయ సముద్రము అవతలకు దాటివెళ్ళాడు. బహుశా తన చుట్టూ ఎల్లప్పుడు ఉంటున్న ప్రజలకు దూరంగా పోయి ఏకాంతముగా గడపాలని అనుకొని ఉండవచ్చు. కాని జనసమూహములు ఆయనను వెంబడించి యేసును కలుసుకున్నారు. ఆయన అనేక గొప్ప అద్భుతములను చేశాడని వారికి తెలుసు. ఆయనతోనే ఉండాలని వారు కోరుకొన్నారు.



యేసు తన శిష్యులను అరణ్య ప్రాంతమునకు నడిపించి అందరికి కనబడులాగున ఆయన కొండమీద కూర్చుని బోధించడం మొదలుపెట్టాడు. అనేక మంది ప్రజలు ఆయన మాటలు వినుటకు వస్తూఉన్నారు. అప్పుడు భోజన సమయము కావడంతో అందరూ ఆకలిగా ఉన్నారు.



యేసు జన సమూహములను చూచి- "వీరు భుజించుటకు ఎక్కడనుండి రొట్టెలు కొని తెప్పింతుమని" ఫిలిప్పును అడిగాడు. సమీపములో భోజనమును అమ్మే కొట్లు (భోజనశాలలు) లేవు. మరి యేసు ఏంచెయ్యబోతున్నాడు?



"ఈ జన సమూహమంతటికి భోజనము పెట్టుటకు చాలా ఖర్చు అవుతుంది" అని ఫిలిప్పు యేసుతో అన్నాడు. యేసు మరియు ఆయన శిష్యుల దగ్గర అంత డబ్బులేదు.





సీమోను పేతురు సహోదరుడైన
మరియొక శిష్యుడు ఆంద్రెయ
యేసుతో- "ఇక్కడఉన్న ఒక
చిన్నవానియొద్ద అయిదు
రొట్టెలు, రెండు చేపలు ఉన్నవి
గాని ఇవి ఇంతమందికి
ఏమాత్రమును సరిపోవు" అని
చెప్పాడు.

ఆ చిన్నపిల్లవాడు యిచ్చిన అయిదు రొట్టెలు, రెండు చేపలను చూసినప్పటికి, వాటితో అంతమందికి యేసు ఎలా ఆహారము పెట్టబోతున్నాడో ఆంద్రెయ చూడలేకపోయాడు.



జనులను కూర్చుండబెట్టమని యేసు తన శిష్యులకు ఆజ్ఞాపించాడు. జనులందరూ కూర్చున్నారు. వారు యించుమించు స్త్రీలు, పిల్లలుకాక అయిదువేలమంది పురుషులు.



ఆతరువాత యేసు ఆ రొట్టెలను, చేపలను తీసికొన్నాడు. యేసు తనను ఎందుకు తన రొట్టెలను, చేపలను ఇమ్మని అడిగాడో వాటితో ఆయన ఏమిచేయబోతున్నాడో ఆ చిన్నవానికి తెలిసిఉండకపోవచ్చు. కాని ఆ పిల్లవాడు యేసును గట్టిగా నమ్మాడు. తన ఆహారాన్ని యేసుకు యిచ్చాడు.



యేసు రొట్టెలు పట్టుకొని
కృతజ్ఞతా స్తుతులు చెల్లించి
వాటిని ఆశీర్వదించాడు.



ప్రార్థన చేసిన తరువాత ఆయన
రొట్టెలను, చేపలను అందరికి
పంచిపెట్టమని తన శిష్యులకు
చెప్పాడు. ప్రతిఒక్కరూ తృప్తిగా
తినిననూ రొట్టెలు మరియు
చేపలు అయిపోలేదు. వారు
యేసు చేసిన ఈ అద్భుతమును
కళ్లారా చూశారు.



వారందరు తృప్తిగా తినిన తరువాత చాలా రొట్టెలు మరియు చేపలు మిగిలిపోయాయి. ఏమియు నష్టపడకుండ మిగిలిన ముక్కలు పోగుచేయమని యేసు తన శిష్యులకు చెప్పాడు. వారు భుజించిన తరువాత వారియొద్ద మిగిలిన అయిదు యవల రొట్టెల ముక్కలు పోగుచేసి పండ్రెండు గంపలు నింపారు.



ఆదినమున యేసు ఒక చిన్నపిల్లవాడు ఇచ్చిన అయిదు రొట్టెలు,
రెండు చేపలతో అయిదువేలమందికి భోజనం పెట్టాడు.
మరియొక సందర్భములో ఏడు రొట్టెలు, కొన్నిచేపలతో
నాలుగువేలమందికి ఆయన భోజనం పెట్టాడు.
సామాన్య ప్రజలు యేసు చేసిన ఈ సూచక
క్రియలను చూచినప్పుడు వారు
పరిసయ్యుల వలెకాక నిజముగా
ఈ లోకమునకు రాబోవు
ప్రవక్త ఈయనే అని
చెప్పుకొన్నారు.
దేవుని వాక్యములో
వాగ్దానము చేయబడిన
రాబోవు రక్షకుడు
యేసేఅని వారికి
తెలుసు.



# యేసు అయిదువేల మందికి భోజనము పెట్టుట

ఈ కథను మనము బైబిలులో

యోహాను **6**వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును”
కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైన దేవుని గురించి తెలియజేస్తుంది. ఆయన ఎవరో తెలుసుకోవాలని దేవుడు నిన్ను కోరుకుంటున్నాడు. మనము చెడుపనులు జరిగించి పాపము చేశామని దేవునికి తెలుసు. పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి నీ పాపశిక్షను భరించుటకు తన ప్రియకుమారుడైన యేసును సిలువపై మరణించుటకు పంపాడు. ఆ తరువాత యేసు మరణమును జయించి పరలోకమునకు వెళ్లాడు. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించమని అడిగినయెడల ఆయన నిశ్చయముగా క్షమించి నీయందు నివసించును. నీవు ఆయనతో యుగయుగములు జీవించెదవు.

ఇది నిజమని నీవు నమ్మినట్లయితే దేవునికి ఈలాగు ప్రార్థన చేయుము.

ప్రియమైన దేవా, నీవు దేవుడవని నమ్ముచున్నాను. నా పాపములకొరకు యేసు మరణించి తిరిగిలేచెనని నమ్ముచున్నాను. దయతో నా పాపములను క్షమించి నా జీవితములోనికి వచ్చి యుగయుగములు మీతో ఉండుటకు నాకు నిత్యజీవమును ప్రసాదించుము. నీ బిడ్డగా జీవించుటకు మరియు నీకు లోబడుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్!

ప్రతిదినము బైబిలు చదివి దేవునితో మాట్లాడుము.